# వాస్తవం డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
శనివారం 22.08.2026
డిజిటల్ పత్రిక
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## రేవంత్ పర్యటన రద్దుకు బీజేపీ కుట్ర

### 25న పాలమూరు ఓబీసీ మహాసభ

### ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు



**హైదరాబాద్, ఆగస్టు 21 :** సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యట నకు అనుమతి ఇవ్వకపోవడం వెనుక బీజేపీ కుట్ర దాగి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వీ హను మంతరావు ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'వికసిత్ భారత్'లో తెలంగాణ రాష్ట్రం ఉండొద్దనే ప్రధాని మోదీ కుట్రలు చేస్తున్నట్టు అర్థం అవుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ నెల 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఓబీసీ మహాసభ నిర్వ హించనున్నట్టు వెల్లడించారు.

# అదుపు తప్పిన అసమ్మతి

## రేవంత్ కుర్చీకి ఎసరు

# కొండంత హస్తవ్యస్తం





తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనవసర వివాదాలు..అదుపు తప్పిన విమర్శలతో తన సీఎం కుర్చీకే ఎసరు తెచ్చుకునే పరిస్థితిని తెచ్చుకున్నట్లుగా పరిస్థితులు కన్పిస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాష..అదుపులేని విమర్శలనే బాధ్యత కల సీఎం హెూదాలో ఉండి కూడా అదే తోవలో వెళ్ళడం ఆయనకు రోజురోజుకు శత్రువులను తెచ్చిపెడుతోంది.



7లో.. కె.ఆర్ ఉన్నమాట

- ఆదినుంచి అవే తప్పటడుగులు
- అనవసర వివాదాలు..అదుపులేని విమర్శలు
- పెరుగుతున్న అచ్చ కాంగ్రెస్ వర్సెస్ పచ్చ కాంగ్రెస్
- సుష్మిత విమర్శలతో రేవంత్ ఉక్కిరిబిక్కిరి
- ఎవరూ చేయనంత డ్యామేజ్ చేసిన కొండా కూతురు
- రేవంత్ స్వయంకృతాపరాధం

## త్వరలోనే అన్ని విషయాలు బయటపెడ్తా

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21 :** ఇటీవల తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు, తాజా పరిణామాలపై శుక్రవారం మంత్రి కొండా సురేఖ స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలపై వివరంగా మాట్లాడు తానని ఆమె స్పష్టంచేశారు. తమ ఇంట్లో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిజీగా ఉన్నా నని, ఇప్పటికే చెప్పా ల్సిన విషయా లన్నీ వివరణ లేఖలో స్పష్టం చేసినట్టు సురేఖ చెప్పారు. ఇంకా అదనంగా చెప్పడానికి ఏమీలేదని, ఇప్పటివరకు జరిగిన విషయాలపై త్వరలోనే మీడి యా ముందుకు వచ్చి పూర్తి వివరా లతో మాట్లాడుతానని పేర్కొన్నారు.

8లో..

సీఎం రేవంత్ కొండా సుస్మిత చేసిన బహిరంగ వ్యాఖ్యల వెనుక ఉన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. తన కుమార్తె సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమన్న మంత్రి సురేఖ.. ఆ వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి వారు బహిరంగ క్షమాపణలు చెప్పా లని, లేదంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిం చారు. శుక్రవారం హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో వారు మీడి యాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిపై సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యల ను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ, పీసీసీ సమావేశాల్లో చర్చించుకో వాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టంచేశారు.

- కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి
- సుస్మిత వ్యాఖ్యల వెనుక ఆమె హస్తం
- ముఖ్యమంత్రి రేవంత్‌కు క్షమాపణ చెప్పాల్సిందే
- లేదంటే భారీ మూల్యం చెల్లించక తప్పదు
- పార్టీని విమర్శించే వారిందరినీ తప్పించాలి
- నోటీసులిస్తే చాలదు.. కఠిన చర్యలుండాలి
- కోమటిరెడ్డి, చిన్నారెడ్డిపైనా ఉండాల్సిందే
- సుస్మిత వ్యాఖ్యలతో ప్రతిపక్షాలకు అవకాశం
- కాంగ్రెస్ విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

## చిన్నారెడ్డిపై ఖర్గేకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు



**హైదరాబాద్, ఆగస్టు 21 :** వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చి న్నారెడ్డి మధ్య నెలకొన్న వివాదం ఏఐసీసీ వద్దకు చేరింది. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మేఘారెడ్డి తన అనుచరులతో కలిసి శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఇటీవల తనపై చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖర్గేకు ఫిర్యాదు చేశారు. చిన్నారెడ్డిపై చర్యలు తీసు కోవాలని అధిష్ఠానాన్ని కోరారు.తాను డబ్బులిచ్చి ఎమ్మెల్యే టికెట్ కొనుగోలు చేశానని చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖర్గే దృష్టికి తీసుకెళ్లినట్టు మేఘారెడ్డి వెల్ల డించారు. పత్రికల్లో వచ్చిన రిపోర్ట్‌తో పాటు చిన్నారెడ్డి వాయిస్‌ను కూడా ఖర్గే ముందు ఉంచినట్టు తెలిపారు. 9 సార్లు బీఫామ్ ఇచ్చిన కన్నతల్లి వంటి పార్టీపైన చిన్నారెడ్డి విమర్శలు చేశారని మేఘారెడ్డి విమర్శించారు. ప్రతిపక్షాలతో కలిసి పార్టీని నష్టపరిచే విధంగా వ్యవహరిస్తున్న తీరును అధిష్ఠానం ముందు ఉంచినట్టు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు

## దానం అనర్హతపై 16న తీర్పు

### హైకోర్టులో ముగిసిన విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 21 :** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లపై శుక్రవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. దానంపై అనర్హత వేటు వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ పూర్తి చేసింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్‌లో చేరారని, అంతేకాకుండా కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ లోక్ సభ స్థానానికి పోటీ చేశారని పిటిష నర్ల తరఫు న్యాయవాదులు గండ్ర మోహన్‌రావు, వివేక్‌రెడ్డి హైకోర్టుకు తెలియజేస్తూ.. పార్టీ ఫిరాయింపులకు ఇంతకంటే వేరే ఆధారాలు అవసరం లేదని స్పష్టంచేశారు. దానం ఒక పార్టీ బీ-ఫారంతో ఎమ్మెల్యేగా గెలిచి, మరో పార్టీ బీ-ఫారంతో ఎన్నికల్లో పోటీ చేయడాన్ని స్వచ్ఛందంగా బీఆర్ఎస్ సభ్యత్వాన్ని వదులుకున్నట్టు పరిగణించాలని కోరారు. దీంతో మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా దానంపై అనర్హత వేటు వేయాలని కోరడం సమంజసం కాదని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. దానం బీఆర్ఎస్ సభ్య త్వానికి రాజీనామా చేయలేదని, కాం



గ్రెస్ సభ్యత్వం కూడా తీసుకో లేదని, ఆయన బీఆర్ఎస్‌లోనే కొనసాగు తున్నారని తెలిపారు. ఇతర పార్టీల నేతలను కలువడాన్ని పార్టీ ఫిరాయింపుగా పరిగణించరాదని, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంపై రాజ్యాంగంలో ఎలాంటి నిషేధం లేదని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో తీర్పును సెప్టెంబర్ 16కు వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

## టీ కాంగ్రెస్‌లో అలడి

### రెండు గ్రూపులుగా విడిపోయిన సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ



7

## సీఎం రేవంత్ అమెరికా పర్యటన రద్దు



**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్య టనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. ప్రస్తు తం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లం డన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్ట న్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అను మతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూత

**హైదరాబాద్:** తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె చనిపోయారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు.షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతిక కాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు.టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. 1949 'రక్షా రేఖ' సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. విజయవారి 'షావుకారు' సినిమా విజయవంతం అవటంతో.. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 400 చిత్రాలలో నటించారు. రోజులు మారాయి, కన్యాశుల్కం, జయం మనదే, పాండురంగ మహత్యం, డాక్టర్ చక్రవర్తి, అక్కాచెల్లెళ్లు, బడి పంతులు, తాయారమ్మ బంగారయ్య, సంసారం ఒక చదరంగం వంటి హిట్ సినిమాల్లో నటించారు. 1955లో 11 సినిమాల్లో నటించిన షావుకారు జానకి.. 'ఏది నిజం' సినిమాకు జాతీయ బహుమతి అందుకున్నారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.



షావుకారు జానకి సొంత చెల్లెలు కృష్ణకుమారి హీరోయిన్‌గా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

# చిట్టారమ్మ పోచమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**వాస్తవం : మేడిపల్లి :** ఇందిరా నగర్ కాలనీలోని చిట్టారమ్మ పోచమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్మక కల్యాణ్, కొత్త కిషోర్ గౌడ్, చేంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, జక్క రాములు, పుల్లకండ్ల జం గారెడ్డి, ధనగల్ల యాదగిరి, విశ్వం గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిద కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుంగతుర్తి రవి



**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిద కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిద కిచెన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి, ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. మేడిపల్లి ప్రాంతంలో కొత్త వ్యాపారాలు, సంస్థలు ప్రారంభం కావడం స్థానికంగా ఉపాధి అవకాశాలకు కూడా దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిద కిచెన్ నిర్వాహకులు,పవన్ గౌడ్, సోమయ్య,సాయిరాం గౌడ్,స్థానిక నాయకులు, వివిధ పార్టీల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి

**బోడుప్పల్ శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్**



**వాస్తవం : మేడిపల్లి :** శ్రావణ శుక్రవారం సందర్భంగా బోడుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి ముక్కుపుడకను సమర్పించారు. సంప్రదాయబద్ధంగా ఆలయానికి చేరుకున్న దంపతులతో పాటు నాయకులు, ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ముక్కుపుడకను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారికి ముక్కుపుడక సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు ఆసక్తిగా వీక్షించారు. ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దంపతులు రాసాల మంజుల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ అమ్మవారిపై తమకు ఉన్న భక్తి, విశ్వాసంతోనే ముక్కు పుడకను సమర్పించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాసాల సుస్మీత ఫృద్వీ యాదవ్ ,రాసాల మౌనిక శ్రీనివాస్ యాదవ్, మాజీ కా ర్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,రాసాల నర్సింగ్ రావు యాదవ్, రాసాల బాల మల్లేష్ యాదవ్,రాసాల శ్రీశైలం యాదవ్ , రాసాల సత్యనారాయణ యాదవ్, రా సాల రమేష్ యాదవ్, ఆలయ కమిటి చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు దేవరకొండ వీరాచారి, సామల జయేం దర్ రెడ్డి ,జనిగె బంగారు యాదవ్,జనిగె అంజనేయులు యాదవ్ ,కొండా రాంచందర్ యాద వ్,రాపోలు శంకరయ్య ,మన్నె ప్రభాకర్ రెడ్డి,యర్రగుండ్ల సత్యమూర్తి యాదవ్, కొత్త కిరణ్ గౌడ్,శ్రీరాముల జ్ఞానేశ్వర్ ,పన్నాల జనార్ధన్ రెడ్డి ,భక్తులు,స్థానికులు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**సర్పంచ్ పోసాన్ పల్లి రాజు**



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణి చేస్తుంది రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు ప్రభుత్వం సమస్యను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డుల పంపణి చేయండము సంతోషకరమైన విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో జీపీఓ మఠం శివకుమార్ ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు వార్డు సభ్యులు కొంతం రాంచంద్రం వీరబాత్తిని నవనీత కుమార్ విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు డీలర్ దేవసాని బలరాం, బోండ్ల కనకయ్య గూంద్రు స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నిత్యం ఏదో ఒకచోట కేవలం గుంతల కారణంగా జరు గుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. అయితే ఈ ప్రమాదాలతో ప్రాణాలు పోతున్నా పట్టిం చుకునే నాథుడే లేడు. ప్రజల ప్రాణాలే కదా పోతే పోని వ్వండి మాకేంటి ఉన్నట్లుగా పాలకుల, అధికారుల ధోర ణి ఉందని జనాలు మండిపడుతున్నారు. రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 143 నుండి హైదర్గూడా వెళ్లే మార్గంలో రోడ్డుకు మధ్యలో ఇసుక మేటలు, గుంతలు దర్శనమి స్తాయి. శుక్రవారం ఉదయం ఆర్ఎస్ సెలక్షన్ షాపు ముందు రోడ్డుకు మధ్యలో ఉన్న గుంతలలో వాహనాలు అదుపుతప్పడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయారు.**

## వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**వాస్తవం : భూపాలపల్లి**

వెనుకబడిన రంగాలకు రుణాల మంజూరులో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ బ్యాంకింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) సమావేశ మందిరంలో 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి సంబంధించి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల వార్షిక రుణ లక్ష్యం రూ.2,599.49 కోట్లు కాగా, జూన్ త్రైమాసికం నాటికి రూ.451.73 కోట్లు (17.38 శాతం) మాత్రమే సాధించారని తెలిపారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.611.03 కోట్ల లక్ష్యానికి గాను రూ.261.51 కోట్లు (42.80 శాతం) రుణాలు అందించారని వివరించారు. వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, విద్యా మరియు గృహ రుణాల మంజూరులో పురోగతి ఆశాజనకంగా లేదని, బ్యాంకర్లు మరియు శాఖల అధికారులు సమన్వయంతో నెలవారీ కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో వెనుకబడిన కోటక్ మహీంద్రా, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్‌ల పనితీరుపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పలిమేల, మొగుళ్లపల్లి, ఘన్‌పూర్ మండలాల్లో 10 రోజుల ప్రత్యేక ప్రచారం (డ్రైవ్) నిర్వహించి, నిరుపయోగంగా ఉన్న ఖాతాలను పునరుద్ధరించాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకంలో 38.2 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురికావడంపై ఆరా తీస్తూ, క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన జరిపి అర్హులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలన్నారు. పీఎంఈజీపీ దరఖాస్తులను కూడా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగరాజు, వివిధ బ్యాంకుల అధికారులు మరియు జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నాయా

# పోనివ్వండి.. మాకేంటి?

**రెండు పక్కల రహదారి ఆక్రమణలు మధ్యలో గుంతలు**

**గుంతల వల్ల ప్రమాదాలు జరగవని అధికారులు ఫిక్స్ అయ్యారా?**



**వాస్తవం : రాజేంద్రనగర్**

నిత్యం ఏదో ఒకచోట కేవలం గుంతల కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది. అయితే ఈ ప్రమాదాలతో ప్రాణాలు పోతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రజల ప్రాణాలే కదా పోతే పోనివ్వండి మాకేంటి ఉన్నట్లుగా పాలకుల, అధికారుల ధోరణి ఉందని జనాలు మండిపడుతున్నారు. రాజేంద్రనగర్ పిల్లర్ నెంబర్ 143 నుండి హైదర్గూడా వెళ్లే మార్గంలో రోడ్డుకు మధ్యలో ఇసుక మేటలు, గుంతలు దర్శనమిస్తాయి. శుక్రవారం ఉదయం ఆర్ఎస్ సెలక్షన్ షాపు ముందు రోడ్డుకు మధ్యలో ఉన్న గుంతలలో వాహనాలు అదుపుతప్పడంతో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయారు. వెనకాల నుండి ఎలాంటి భారీ వాహనం రాకపోవడంతో ప్రాణాలు దక్కాయి. ఒక ద్విచక్ర వాహనదారుని కాలికి గాయాలయ్యాయి. అంతేకాకుండా మొన్న బండ్లగూడ జాగిర్ కిస్మత్పూర్ సరస్వతి పాఠశాల వద్ద కూడా గుంతల కారణంగానే సాఫ్ట్ వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయిన విషయం విధితమే. వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో స్థానిక వ్యాపార సముదాయాలు, దుకాణదారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారికి రెండు వైపులా ఆక్రమణలు మ ధ్యలో ఉన్న గుంతలతో వాహనదారులకు ఇక్కట్లు తప్ప డం లేదు. రోడ్లపై గుంతల కారణంగానే వాహనాలు నెమ్మదిగా వెళ్లి ప్రమాదాలు జరగకుండా ఉంటాయేమో నని సంబంధిత అధికారులు భావిస్తున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# పెండింగ్ భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**భూసేకరణ కోసం రూ.2,800 కోట్లు విడుదలకు ఆమోదం**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.నీటి పారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటి పారుదల శాఖ అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం వెంటనే రూ.2,800 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. నిర్వాసితులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు. జిల్లాలో శ్రీ పాద ఎల్లంపల్లి, మధ్య మానేరు, కాళేశ్వరం ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రణాళిక ప్రకారం ఆయా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్ డిఓ లు శ్రీధర్ బాబు, కె ఎస్ బి కుమారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ఎస్ డీ సీ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి ప్రశాంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సినారె కళా మందిరం సుందరీకరణ

**పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సినారె కళా మందిరం సుందరీకరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేము లవాడ పట్టణంలోని సినారె కళామందిరం భవనం ఆవరణ, లోపల జిల్లా కలెక్టర్ శుక్ర వారం పరిశీలించారు. సినారె కళామందిరం భవనం సుందరీకరణ, లైటింగ్, సీటింగ్, సౌండ్ సిస్టం, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చే యాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్ డి ఓ కెఎస్ బి కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి గుట్టపై సుందరీకరణ పనులను**

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిగుట్టపై వేములవాడ టెంపుల్ ఏరియా డెవల ప్మెంట్ అథారిటీ(వీ టీ ఏ డీ ఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న సుందరీకరణ పనులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.వీటీఏడీఏ ఆధ్వర్యంలో నాంపల్లి గుట్టపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ఇక్కడికి తరలించారు. విమానం ఏర్పాటు చేసే, ఇతర సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆ పనులను పరి శీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. విమానం ఏర్పాటు, సుందరీకరణ పనులను గడువులోగా పూర్తి చేసి.. భక్తులు, పర్యాటకులకు అందు బాటులోకి తీసుకు రావాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్ డి ఓ కె ఎస్ బి కుమారి, తహసీల్దార్ జయంత్ కుమార్ పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో పనులు.. కాంగ్రెస్ నేతల ప్రచారమేంటి?

**తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే**

**రాష్ట్ర నిధులు తీసుకురావాలి**

**బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు**

**వాస్తవం : వర్ధన్నపేట**

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం సరి కాదని బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అడుప రాజు విమర్శించారు.వర్ధన్నపేట మండలంలోని అభివృద్ధి పనులు చేపట్టారని ఆయన తెలిపారు. సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది" అన్న చందంగా కేంద్ర నిధులతో జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు క్రెడిట్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వాటిని వినియోగించుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ చెప్పే మార్పు ఇదేనా అని అడుప రాజు విమర్శన చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు కూడా తీసుకురావాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే దమ్ముంటే రాష్ట్ర నిధులు తీసుకు రావాలి. కేంద్ర నిధులతో జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం మానుకోవాలి" అని అడుప రాజు అన్నారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ బీజేపీ శ్రేణులు వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్తాయని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ,




మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, బీజేపీ నాయకులు పెద్దూరి రాజు, దేవేందర్, రాము, సుంకరి బాబు, కార్తీక్, మహంతు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరికలు



**వాస్తవం : పాలకవీడు**

భారతీయ జనతా పార్టీ పాలకవీడు బీజేపీ మండల అధ్యక్షులు రమావత్ నరి నాయక్ అధ్యక్షతన ,హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ,బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి మహిళా నాయకురాలు గజగంటి రమణ ,జాన్పహాడ్ , పాలకి వీడు గ్రామ నుంచి కొమ్మగాని అచ్చమ్మ పార్టీలోకి చేరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ అభివృద్ధిని చూసి బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగ జిల్లా కన్వీనర్ కాటూరి శేషగిరిరావు పాలకుడు బూత్ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ గౌడ్, బెజ్జం సైదులు, వద్యా, వెంకటేష్, రుపావత్ శ్రీనివాస్ నాయక్, అలింగాపురం బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఆటో కార్మికుల సమస్యలపై ఛలో కలెక్టరేట్**

**ర్యాలీకి నేతృత్వం వహించిన వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**వాస్తవం : గోదావరిఖని, ఆగస్టు 21**



ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పిలుపుతో శుక్రవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని చౌరస్తా నుంచి వ్యాల్ల హరీష్ రెడ్డి, ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.12 వేల జీవన భృతి, ఆటోనగర్ల ఏర్పాటు వంటి పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీల అమలుపై ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్యలపై ఈ నెల 24 నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.అనంతరం వ్యాల్ల హరీష్ రెడ్డి, మంద రవి కుమార్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

**ప్రధాన డిమాండ్లు:** ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నష్టపరిహారం, నెలవారీ రూ.12 వేల జీవనభృతి, రూ.1,000 కోట్లతో ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గింపు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక భీమా, అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ ట్యాక్సీలపై నిషేధం, రైల్వే స్టేషన్లు--బస్టాండ్ల వద్ద అధికారిక ఆటో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, 50 ఏళ్లు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ.10 వేల గౌరవ పెన్షన్, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాల నియంత్రణ, గ్రేటర్ హైదరాబాద్‌లో ఆటో మీటర్ రేట్ల పెంపు, ఆటోలకు స్టేట్ పర్మిట్, ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు స్థలాలు--ఇళ్ల నిర్మాణం, ఆటో కార్మిక రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో 24 తారీకు నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని కలెక్టర్‌కి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, ఆటో జేఏసీ నాయకులు తాండ్ర సదానందం, ఎనగందుల నాంపల్లి, బురహాన్,బండ సురేష్,జబ్బర్, కడార్ల శ్రీధర్, అన్ను బాయ్, బంధారపు కుమార్, బెక్కం శంకర్, మడ పెద్ది రమేష్, కాంపల్లి శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్, రంగు దుర్గ ప్రసాద్, కే.వి. చందు, అనిల్ రావు, సార్ల ఉదయ్ పాల్గొన్నారు.



# కాటారం ఉద్యమకారుల సమితి మండల అధ్యక్షుడిగా చీర్ల తిరుపతిరెడ్డి

**వాస్తవం : కాటారం**



తెలంగాణ ఉద్యమకారుల సమితి కాటారం మండల అధ్యక్షుడిగా చీర్ల తిరుపతిరెడ్డిని శుక్రవారం నియమించారు. ఈ మేరకు సమితి అధ్యక్షుడు తొడేటి శంకర్‌గౌడ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. కాటారం మండలంలో సమితిని మరింత బలోపేతం చేయడం తో పాటు తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరి ష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల పరి రక్ష ణకు ప్రాధాన్యం ఇస్తూ సమితి కార్యక్రమాలను గ్రామస్థాయిలో విస్తరించాలని కోరా రు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హిస్తూ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చీర్ల తిరుప తిరెడ్డి తెలిపారు.

# సూపర్ మార్కెట్‌లో చోరీ

**షట్టర్ తాళాలు పగులగొట్టి నగదు, వస్తువులు అపహరణ**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్‌లో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు షట్టర్ తాళాలు పగులగొట్టి దుకాణంలోకి ప్రవేశించిన దుండగులు నగదుతో పాటు పలు వస్తువులను అపహరించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం చోరీ విషయం వెలుగులోకి రావడంతో నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. సూపర్ మార్కెట్‌లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నం అయ్యారు.చోరీకి గురైన నగదు, వస్తువుల పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రాజకీయ కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే వైఖరిపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**

**వాస్తవం : వర్ధన్నపేట**



రాజకీయ కక్షసాధింపులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శాంతియుతంగా జాతీయ జెండాను ఆవిష్కరించామని తెలిపారు. జెండా ఎగురవేసే సమయంలో తాడుకు సంబంధించి చిన్న సాంకేతిక లోపం తలెత్తగా, ఐదు సెకన్లలోనే సరిచేసి జాతీయ గీతాలాపనతో గౌరవ వందనం సమర్పించామని పేర్కొన్నారు. జాతీయ జెండాకు ఎలాంటి అవమానం జరగలేదని స్పష్టం చేశారు. అయితే స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితో మున్సిపల్ కమిషనర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయించి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తో పాటు సుమారు 25 మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం దారుణమని మండిపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికులు, ఆటో యూనియన్ల ప్రతినిధులు స్వచ్ఛందంగా నిర్వహించారని, కేవలం బీఆర్ఎస్ శ్రేణులనే లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో పోలీసు అధికారిగా పనిచేసిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తర్వాత కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వేరే చోట ఉన్నప్పటికీ అంబేద్కర్ సెంటర్ వద్ద కార్యక్రమం నిర్వహించి గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని ఆరోపించారు. దీనిపై తాము కూడా పోలీసులకు ఫి ర్యాదు చేసినట్లు గుర్తుచేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం, ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఇది పోలీసు రాజ్యం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థ అని గుర్తించి ఎమ్మెల్యే తన వైఖరిని మార్చుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుజ్జ వీరన్న, తిరుపతి సురేష్, తుమ్మల శ్రీధర్, సింగరబోయిన రాజశేఖర్, బానోతు నవీన్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్, భూక్యా రామన్న, మాజీ ఎంపీటీసీ నునావత్ వసంత్ నాయక్, సీనియర్ నాయకులు పిట్టల రాజు, యువజన నాయకులు బొడ్డుపల్లి శ్రీకాంత్, మేకల శ్రీనివాస్, పసునూరి రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణ మరిచారు.. పల్లె ప్రకృతి వనాలను గాలికొదిలారు

**అధ్వానంగా మారుతున్న వైనం**
**నిర్వహణపై నిర్లక్ష్యం.. పూర్వ వైభవం తీసుకురావాలని గ్రామస్తుల డిమాండ్**

**వాస్తవం : మద్దూరు**

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ లోపంతో కళ తప్పుతున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాలు ప్రస్తుతం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, గడ్డి పెరిగి నిరుపయోగంగా మారుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వనాల ఏర్పాటుతో గ్రామాల్లో పచ్చదనం పెరగడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని ప్రభుత్వం భావించింది. ప్రారంభంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, వనాల సంరక్షణ సక్రమంగా సాగింది. అయితే ప్రస్తుతం సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయకపోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్థానికులు చెబుతున్నారు. పర్యవేక్షణ కరువై.. పొదలు పెరిగి ప్రకృతి వనాల్లో మొక్కల మధ్య పెరిగే పిచ్చి మొక్కలను తొలగించడం, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడం, మొక్కలకు నీటిని అందించడం వంటి పనులు సక్రమంగా జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో ప్రధాన ప్రవేశ ద్వారాలు, నడక దారుల చుట్టుపక్కల సైతం పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి వనాల రూపురేఖలు మారిపోయాయి. చిత్రంలో కనిపిస్తున్న ప్రకృతి వనం వద్ద కూడా పచ్చదనం కంటే పిచ్చి మొక్కలు, పొదలే ఎక్కువగా కనిపిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన వనాలు నిర్వహణ లేక ఇలా అధ్వానంగా మారడం బాధాకరమని వారు అంటున్నారు.





**ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ ఏదీ?**

పల్లె ప్రకృతి వనాల నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో బాధ్యతలు నిర్వహించే సిబ్బంది తరచూ పరిశీలించి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉన్నప్పటికీ, ఆ స్థాయిలో పర్యవేక్షణ కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల స్థాయి అధికారులు కూడా ప్రకృతి వనాలను క్రమం తప్పకుండా సందర్శించి పరిస్థితిని సమీక్షించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. ప్రకృతి వనాల నిర్వహణకు కేటాయించే నిధులు, సిబ్బంది పనితీరు, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పూర్వ వైభవం తీసుకు రావాలి. ప్రకృతి వనాలను కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితం చేయకుండా నిరంతరం సంరక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు మొక్కలకు అవసరమైన నీరు అందించి, వనాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పారిశుధ్య పనులు చేపట్టి పూర్వ వైభవం తీసుకురావాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# 5 ఎకరాల లావణి పట్టా భూమి వివాదం





## 2008 నుంచి సాగు చేస్తున్నామన్న బాధితులు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత కుటుంబం ఆందోళన, ఆత్మహత్య హెచ్చరిక

**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో 5 ఎకరాల లావణి పట్టా భూమి మార్పిడి వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమకు తెలియకుండానే భూమిని మరొకరి పేరుపైకి మార్చారని ఆరోపిస్తూ ఒక దళిత కుటుంబం గురువారం జైపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసింది. న్యాయం జరగకపోతే కార్యాలయంలోనే ఆత్మహత్య చేసుకుంటామని బాధిత కుటుంబం హెచ్చరించింది. గంగిపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల భూమక్క మాట్లాడుతూ, సర్వే నంబర్ 102/ఎ1 లోని 5.00 ఎకరాల లావణి పట్టా భూమిని 2008 నుంచి తాము కౌలు చేసుకుని సాగు చేస్తున్నామని తెలిపారు. అయితే 2018లో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఆ భూమిని సింగం మదునయ్య పేరుపైకి మార్చినట్లు ఆరోపించారు. ఈ విషయం తెలిసిన వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేసినా ఏళ్లుగా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. గురువారం కార్యాలయానికి వెళ్లగా తహసీల్దార్ కులం పేరుతో దూషించి సిబ్బందితో బయటకు పంపించారని తీవ్ర ఆరోపణలు చేశారు. పాత రికార్డులు పరిశీలించి భూమిని తిరిగి తమ పేరుపైకి మార్చాలని, తమను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల ఆందోళనతో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొనగా, సమాచారం అందుకున్న పోలీసులు చేరుకుని పరిస్థితిని శాంతింపజేశారు. ఈ ఆరోపణలపై జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి స్పందిస్తూ, వివాదాస్పద భూమిపై రెవెన్యూ, అటవీ శాఖల సంయుక్త సర్వే నిర్వహించగా అది అటవీ భూమిగా తేలిందని వివరణ ఇచ్చారు. ఈ విషయాన్ని ఇప్పటికే బాధితులకు తెలియజేశామని, భూ సమస్యపై ఉన్నతాధికారులకు అప్పీల్ చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఒకవైపు 2008 నుంచి తాము సాగు చేస్తున్న పట్టా భూమి వేరొకరి పేరుపైకి మారడం, మరోవైపు సర్వేలో అటవీ భూమిగా తేలడంపై గందరగోళం నెలకొంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత దళిత కుటుంబం కోరుతోంది.

# వేములవాడ రూరల్ ఎస్ఐగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ రూరల్ ఎస్ఐగా కె ప్రశాంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన ప్రశాంత్ రెడ్డి బదిలీపై వేముల వాడ రూరల్‌కి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వేము లవాడ రూరల్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, రౌడీల పై నిఘా, ట్ర బుల్ రైడ్స్‌లపై నిఘా, గంజాయిపై ప్రత్యేక టీమ్‌తో నిఘా పెట్టి ఎప్పటికప్పుడు పర్యవే క్షణ కొనసాగుతుందని, ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవటం జరిగింది అని, అసాం ఘిక కార్యకలా పాలు చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయి అని, చట్ట పరిధి దాటకుండా ఉండాలి అని ప్రజలకు సూచించారు.

# కన్నుల పండుగగా వరలక్ష్మీ వ్రతం

**పాల్గొన్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులు**



**వాస్తవం:నిర్మల్:** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని వాసవి హైస్కూల్లో వైభవంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ పూజలు పాల్గొన్నారు సుమంగళి తత్వాన్ని ప్రసాదించడం భర్త ఆరోగ్యంగా ఉండాలని సిరిసంపదలతో కుటుంబం వర్ధిల్లాలని ఈ వ్రతం చేస్తారని అష్టలక్ష్మిని తలుచుకుంటూ అష్టోత్తరము నామము చదువుతూ జరుపుకుంటామని ముఖ్యంగా స్కూల్లో ఏ ప్రోగ్రాం జరిగిన తల్లిదండ్రులు కీలకపాత్ర పోషిస్తారని ఈ వరలక్ష్మి వ్రతం స్కూల్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందని పలువురు ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సంప్రదాయాలను భావితరాలకు అందించడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వాస్తవం : జగదేవపూర్**

గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ కార్యదర్శి నరేష్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తిగుల్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత పై వానాకాలం వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. ఇంటి పరిసరాల్లో పనికిరాని వస్తువులను నిల్వ చేయడం వల్ల లార్వా తయారై దోమలు వృద్ధి పెరుగుతుందని చెప్పారు. దోమలతో ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని కోరారు. గ్రామంలో పారిశుద్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు వసంత, మతీన గ్రామస్తులు పరశురాం, ఈశ్వర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**వాస్తవం: మాడుగులపల్లి :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన నిడమనూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకునూరి వెంకన్న గౌడ్ గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిని మిర్యాల గూడ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వివరించారు ఆ యొక్క సమస్యలు తన దృష్టిలో ఉంచుకొని నారాయణపురం గ్రామంలో ఉన్న ఎలాంటి సమస్యలైన పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు. సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకునూరి వెంకన్న గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



వాస్తవం



## మహాదేవపురం యానిమల్ కేర్ సెంటర్‌ను

# పరిశీలించిన ఉన్నతాధికారులు

**వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్సీ : ఆగస్టు 21:**



గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురంలో ఉన్న యానిమల్ కేర్ సెంటర్‌ను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్., అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) వేణుగోపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించారు. యానిమల్ కేర్ సెంటర్ వద్ద కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను అధికారులతో కలిసి వారు పరిశీలించారు. అలాగే, సెంటర్ పరిసరాల్లో ఏర్పాటు చేయనున్న పెట్ పార్క్ ప్రతిపాదనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెట్ పార్క్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు, పెంపుడు జంతువుల యజమానులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, సెంటర్ పరిసరాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్ రాములు, ఎస్ఈ సక్కుబాయి, ఈఈ గోవర్ధన్ గౌడ్, వెటర్నరీ సిబ్బంది, గాజులరామారం సర్కిల్ అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల గౌరవం

# సమాజ ప్రగతికి ప్రతీక

**లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు**



**వాస్తవం : సిరిసిల్ల**

వృద్ధుల పట్ల గౌరవం– సమాజ ప్రగతికి ప్రతీక అని పేర్కొంటూ వృద్ధులను భారంగా కాకుండా సమాజానికి విలువైన మార్గదర్శకులుగా చూడాలని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు అన్నారు. సిరిసిల్ల పట్టణ శివారులోని రగుడులోని రంగినేని ట్రస్ట్ లో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి బి పుష్పలత ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార కార్యదర్శి పిలక్ష్మణాచారి సమన్వయంతో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడెపు వేణు మాట్లాడుతూ... వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని, తమ హక్కులకు భంగం కలిగినప్పుడు సంబంధిత అధికారులను లేదా న్యాయ సేవా సంస్థలను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం ట్రస్ట్‌లోని వృద్ధులకు న్యాయ సేవాధికర సంస్థ తరపున పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, బూర మధుసూదన్, రంగినేని ట్రస్ట్ ప్రిన్సిపల్ వెంకట్రావు, ట్రస్ట్ ఇంచార్జి తిరుమల్ రెడ్డి, హెడ్ మాస్టర్ మహమ్మద్ అంకుస్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండ్ లింగంపల్లి మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్**

**వాస్తవం : బెజ్జంకి : ఆగస్టు 21**



బెజ్జంకి మండలంలోని రేగులపల్లి స్టేజి నుండి గుండారం గ్రామ శివారులోని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఏసి పౌల్ట్రీ ఫార్మ్ వరకు శనివారం నిర్వహించే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసమయి బాలకిషన్ 10 సంవత్సరాల బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి పేద దళితుల భూములు లాక్కొని అక్రమంగా ఏసీ పౌల్ట్రీ ఫార్మ్ నిర్మించుకున్నారని ఆరోపించారు. గోసి గొంగడి అని చెప్పుకునే రసమయి బాలకిషన్‌కు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. అధికార దాహంతో దళితుల, ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని గతంలో ఏ నాయకుడు సంపాదించలేని సంపాదన ఎక్కడ నుండి వచ్చింది అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పేదలకు 3 ఎకరాలు ఇవ్వని నీకు ఈ భూమి ఎక్కడి నుండి వచ్చింది అన్నారు. బిఆర్ఎస్ నాయకుల అక్రమ ఆస్తులు ఎలా వచ్చాయని ప్రజలకు మొత్తం తెలుసని ఎద్దేవా చేశారు. పేదలను పట్టించుకొని నీకు వారి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. బిఆర్ఎస్ హయంలో రోడ్డు కాంట్రాక్టర్ కి డబ్బులు ఇవ్వకుండా ఆపడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని, ఆ పాపం బీఆర్ఎస్ వాళ్లదే అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కానీ రోడ్లు వేయడం గానీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. రేపటి మహా పాదయాత్రకి యువజన సంఘాల నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఒగ్గు దామోదర్, మాజీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్లు గండికోట సురేష్, జంగిలి తిరుపతి, రాజు, మరియు రావుల నర్సయ్య, జెల్ల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి రమేష్, ఇప్కిల్ల ఐలయ్య, బోనగం రమేష్, నారాయణ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల పరిధిలోని మద్దూరు ధర్మారం, లద్నూరు, గాగిళ్లపూర్, సలఖపూర్ గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్లు దామెర మల్లీషం, కాసల్ల రేణుక కనకరాజు, ఇట్టబోయిన కనకచంద్రం, గడిపే మౌనిక అనిల్, జక్కుల కనకమ్మ లింగయ్య ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్లు మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్ సరుకులు సులభంగా, పారదర్శకంగా అందనున్నాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీపీఓలు, ఆంజనేయులు, కృష్ణ పంచాయతీ కార్యదర్శులు ఉప్పరి మధుసూదన్, అశోక్, రజియా, రేషన్ డీలర్లు పాల్గొని కార్డుల పంపిణీలో సహకరించారు. గ్రామస్థులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోడుప్పల్ బోనాల పండుగలో పాల్గొనాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి ప్రత్యేక ఆహ్వానం



**వాస్తవం : మేడిపల్లి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్లో 23 ఆగస్టు ఆదివారం శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ జరుగుతున్న నేపథ్యంలో మాజీ జెడ్పిటిసి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి తదితరులు మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డికి బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానిస్తూ ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారం శ్రీధర్ గౌడ్, మైసగళ్ళ శ్రీకాంత్, ఉప్పరి విజయ్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## ఇందుర్తి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి



**ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొట్ల కార్తీక్**

**వాస్తవం : చిగురుమామిడి:**

ఇందుర్తి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి నిధుల దుర్వినియోగం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొట్ల కార్తీక్ అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ ఉప సర్పంచ్ అనిల్‌ను శుక్రవారం ఇందుర్తిలో అధ్యక్షుడు కార్తీక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కలిసి మనోధైర్యాన్ని కలిగించారు. ఇందుర్తి గ్రామ పంచాయతీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ నిధుల మంజూరు విషయంలో ఉప సర్పంచ్ అనిల్ ను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఒత్తిడికి గురి చేస్తూ అధిక నిధుల మంజూరు బిల్లులపై సంతకాలు చేయిస్తున్నారని, నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించిన ఉప సర్పంచ్ అనిల్‌ను గ్రామ పాలక కార్యవర్గంతో ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం, అధిక బిల్లుల చెల్లింపులు వంటికి ఆధారాలు ఉన్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిశీలించి విచారణ చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అనిల్‌కు ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉప సర్పంచులు రాష్ట్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద కళాకారుల సంఘం ఎన్నిక



**వాస్తవం : చందుర్తి**

రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు తీగల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి జానపద కళాకారుల కార్యవర్గం ఎంపిక చేశారు. మండల అధ్యక్షులుగా దొంగరి లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులుగా మర్రి శివరాజ్, మహమ్మద్ హైదర్, ప్రధాన కార్యదర్శిగా మర్రి మల్లేశం, సంయుక్త కార్యదర్శి మర్రి (షిరిడి) మల్లేశం, భాషాణి వేణు, కార్యవర్గ సభ్యులు ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మండలంలోని అగ్రహారంలో ఎస్ ఆర్ ఆర్ పాలిటెక్నిక్ కాలేజీలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వినయ్ కుమార్, మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బచ్చు వంశీ, కాలేజీ ప్రిన్సిపాల్, తాటికొండ శ్యామ్, మోటూరి శ్రీనివాస్, తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సన్నద్ధత కార్యక్రమానికి పైలెట్ గ్రామంగా సనుగుల ఎంపిక



**వాస్తవం : చందుర్తి**

తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ చేపట్టిన కార్యక్రమాల్లో ఎల్‌నినో సన్నద్ధత కార్యాచరణ ప్రణాళిక – విబిజి రామ్ జీ ( సమీకృత పంట కుంట ), సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ఎస్‌ఏపి ) వెబ్ సైట్ ఆవిష్కరణకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల గ్రామం పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సనుగుల గ్రామ సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కన్నం అనిల్, మండల కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

**శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో**

# వరలక్ష్మీ వ్రత మహోత్సవం

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చార్యులు, రాకేష్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....వరలక్ష్మి వ్రతంలో లక్ష్మీదేవికి చేసే కుంకుమ పూజ అత్యంత విశిష్టమైనదని, సౌభా గ్యప్రదమైనదని, వరల క్ష్మీ వ్రతం, కుంకుమ పూజ హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, మంగళ కరమైన వేడుకలని పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రావణ మాసంలో లక్ష్మీదేవి అనుగ్రహం కోసం మహిళలు ఈ పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తారు. ము త్తైదువులు తమ సౌభాగ్యం కోసం, కుటుంబ క్షేమం కోసం ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. వరలక్ష్మీ దేవిని పూజిస్తే అష్టలక్ష్మీలు అయిన (ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్యా, సౌభాగ్య, సంతోష, సంతాన లక్ష్ములు) పూజించినంత ఫలితం దక్కుతుందని భక్తుల నమ్మకం. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు ఉండేలా చూడాలి

**- బీఎల్‌వోలు అప్రమత్తంగా పనిచేయాలి**

**- బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం**



**వాస్తవం : చేవెళ్ల**

ఎస్‌ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్‌వోలు జాగ్రత్తగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఎస్‌ఐఆర్ జోనల్--3 ఇన్‌చార్జ్, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సూచించారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సి హెచ్ ఆర్ గార్డెన్‌లో చేవెళ్ల అసెంబ్లీ బి ఎల్ ఏ 1 జిల్లా కార్యదర్శి గౌండ్ల కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల అసెంబ్లీ విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొన్నారు. ఎస్ ఐ ఆర్ రెండో దశలో పార్టీ శ్రేణులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించిన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఓటర్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు అనంత్‌రెడ్డి, మానయ్య, శ్రీకాంత్, భయానంద్, దయాకర్‌రెడ్డి, చంద్రకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న రాకతో మనోహరాబాద్‌లో సందడి

**వాస్తవం : మనోహరాబాద్:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుక్రవారం మనోహరాబాద్ మండలానికి వచ్చిన సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.నాయకులు ఆయనకు భారీ పూలమాల వేసి సన్మానించారు.అనంతరం తీన్మార్ మల్లన్న మనోహరాబాద్ చౌరస్తా వద్ద పార్టీ జెండా గద్దెను ఆవిష్కరించి, జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం,తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం పార్టీ తరపున మరింత బలంగా పనిచేస్తామని తెలిపారు.పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి విస్తరించేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. మల్లన్నకు స్వాగతం పలికిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఉత్సాహం వ్యక్తం చేశారు.






## కుత్బుల్లాపూర్ నుంచి ఢిల్లీకి

# సోను యాదవ్ సైకిల్ యాత్ర

**జెండా ఊపి ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్ : వాస్తవం ఆర్సీ**

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోను యాదవ్ చేపట్టిన సాహసోపేత సైకిల్ యాత్ర శుక్రవారం కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైంది. కుత్బుల్లాపూర్ నుంచి ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు సుమారు మూడు నెలల పాటు కొనసాగనున్న ఈ యాత్రను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ భవిష్యత్తుపై తన రాజకీయ ఆకాంక్షను వ్యక్తం చేస్తూ ఇంత సుదీర్ఘమైన సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టిన సోను యాదవ్‌ను అభినందించారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నా పట్టుదలతో యాత్రను కొనసాగిస్తున్న ఆయన సంకల్పం అభినందనీయమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే సోను యాదవ్ ఆకాంక్ష నెరవేరాలని కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. ప్రజల సమస్యలు, దేశ రాజకీయాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగే ఇలాంటి ప్రజా యాత్రలు ప్రజాస్వామ్య చైతన్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు.సైకిల్ యాత్ర నిర్వాహకులు సోను యాదవ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైన తన యాత్ర తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగి చివరకు ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు మూడు నెలల పాటు వేలాది కిలోమీటర్ల మేర సైకిల్‌పై ప్రయాణిస్తూ ప్రజలను కలుసుకుని తన ఆకాంక్షను తెలియజేస్తానని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే తన సంకల్పాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లడమే యాత్ర ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సోను యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తిచేసి ఢిల్లీకి చేరుకోవాలని నాయకులు ఆకాంక్షిస్తూ ఆయనకు తమ మద్దతు ప్రకటించారు.





# పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య



**వాస్తవం :మాడుగులపల్లి :** మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య చేసు కున్న సంఘటన మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామంలో జరిగింది మాడుగు లపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వలపాలెం గ్రామానికి చెందిన నాంపల్లి సులోచన భర్త వెంకన్న వయసు 40 సంవత్సరాలు, కులం. కుమ్మరి, వృత్తి కూలీ, వీరికి ఇద్దరు కుమారులు నాంపల్లి మణికంఠ 21 సం: నాంపల్లి వేణు 18 సంవత్సరాలు సంతానం కలదు వీరి కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఆర్థిక పరిస్థితి బాగా లేక వారి యొక్క పిల్లలు సరిగ్గా చదువుకోక పోవడంతో మనస్థాపానికి గురై తేదీ 10-08-2026న రాత్రి అందాజా 09-35 నిమిషాలకు ఇంట్లో ఉన్న టువంటి బాత్రూంలోకి వెళ్లి పెట్రోల్ బాటిల్ లో ఉన్న పెట్రోల్ తీసుకొని బయటకు వచ్చి నిప్పు అంటించుకోవడంతో అరుచుకుంటూ కేకలు వేయడంతో భర్త నాంపల్లి వెంకన్న, చిన్న కుమారుడు నాంపల్లి వేణు మరియు నాంపల్లి జగన్ లు వెళ్లి మంటలు ఆర్పి వెంటనే 112 అంబులన్స్ కి సమాచారం ఇచ్చి అక్కడి నుండి నల్గొండ ప్రభుత్వా సుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో డాక్టర్ సలహా మేరకు నల్లగొండలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు తేదీ. 21 -08-2026 రోజున రాత్రి 01:30 నల్లగొండలోని ప్రైవేట్ స్కంద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిందని మృతురాలి తమ్ముడు బంధారపు వెంకన్న తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని మాడుగులపల్లి ఎస్సై పంగ సురేష్ యాదవ్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు



**వాస్తవం : అందోల్**

శ్రావణమాసంవరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో మహిళలు వరలక్ష్మీ పూజలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఉదయం నుండి తమ ఇళ్ళ ముందు కల్లాపులు చల్లి ఇంటి పరిసరాలను శుభ్రంగా కడిగి రంగవల్లులను తీర్చిదిద్దారు. అనంతరం తమ తమ ఇళ్లలో లక్ష్మీదేవి ప్రతిమలకు భక్తిశ్రద్ధలతోపూజలు చేశారు. అనంతరం వా డలలోని మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# మురుగు నీరు రోడ్లపైకి

**స్థానికుల ఇబ్బందులు**

**పరిశీలించిన తుంగతుర్తి రవి**



**వాస్తవం : మేడిపల్లి :** మేడిపల్లి డివిజన్‌లోని ప్రశాంత్ నగర్, ఎం కన్వెన్షన్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి స్థానిక కాలనీ వాసులు, మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు.ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి వచ్చి ప్రవహిస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు తుంగతుర్తి రవి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సమస్యను పరిశీలించిన తుంగతుర్తి రవి, ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థను రీప్లేస్ చేసి నూతన పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రశాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు పాశం వెంకట్ రెడ్డి, యాదిరెడ్డి, కరుణాకర్ సోమయ్య, వర్క్ ఇన్స్పెక్టర్, లింగస్వామి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్



**వాస్తవం : రాజేంద్రనగర్**

గత కొన్ని రోజులుగా దోమల బెడదతో అత్తాపూర్ సర్కిల్ తేజస్వి నగర్ కాలనీలో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుబాబు ఎంటమాలజీ అధికారులతో మాట్లాడారు. స్పందించిన అధికారులు కాలనీలోని పలు వీధులలో దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు చేపట్టారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మధుబాబు తెలిపారు.



# అదుపు తప్పిన అసమ్మతి

## రేవంత్ కుర్చీకి ఎసరు

# కొండంత హాస్తవ్యస్తం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనవసర వివాదాలు..అదుపు తప్పిన విమర్శలతో తన సీఎం కుర్చీకే ఎసరు తెచ్చుకునే పరిస్థితిని తెచ్చుకున్నట్లుగా పరిస్థితులు కన్పిస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాష..అదుపులేని విమర్శలనే బాధ్యత కల సీఎం హెూదాలో ఉండి కూడా అదే తోవలో వెళ్ళడం ఆయనకు రోజురోజుకు శత్రువులను తెచ్చిపెడుతోంది.




- ఆదినుంచి అవే తప్పటడుగులు
- అనవసర వివాదాలు..అదుపులేని విమర్శలు
- పెరుగుతున్న అచ్చ కాంగ్రెస్ వర్సెస్ పచ్చ కాంగ్రెస్
- సుష్మిత విమర్శలతో రేవంత్ ఉక్కిరిబిక్కిరి
- ఎవరూ చేయనంత డ్యామేజ్ చేసిన కొండా కూతురు
- రేవంత్ స్వయంకృతాపరాధం

**సీఎం రేవంత్ కొండా సుస్మిత చేసిన బహిరంగ వ్యాఖ్యల వెనుక ఉన్న అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. తన కుమార్తె సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమన్న మంత్రి సురేఖ.. ఆ వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి వారు బహిరంగ క్షమాపణలు చెప్పా లని, లేదంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిం చారు. శుక్రవారం హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో వారు మీడి యాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిపై సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యల ను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఏదైనా సమస్య ఉంటే సీఎల్పీ, పీసీసీ సమావేశాల్లో చర్చించుకో వాలని సూచించారు. సీఎంపై ఎవరు తప్పుడు ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టంచేశారు.**

## త్వరలోనే అన్ని విషయాలు బయటపెడ్తా

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21 :** ఇటీవల తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు, తాజా పరిణామాలపై శుక్రవారం మంత్రి కొండా సురేఖ స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలపై వివరంగా మాట్లాడు తానని ఆమె స్పష్టంచేశారు. తమ ఇంట్లో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో బిజీగా ఉన్నా నని, ఇప్పటికే చెప్పా ల్సిన విషయా లన్నీ వివరణ లేఖలో స్పష్టం చేసినట్టు సురేఖ చెప్పారు. ఇంకా అదనంగా చెప్పడానికి ఏమీలేదని, ఇప్పటివరకు జరిగిన విషయాలపై త్వరలోనే మీడి యా ముందుకు వచ్చి పూర్తి వివరా లతో మాట్లాడుతానని పేర్కొన్నారు.

- కొండా సురేఖను బర్తరఫ్ చేయాలి
- సుస్మిత వ్యాఖ్యల వెనుక ఆమె హస్తం
- ముఖ్యమంత్రి రేవంత్‌కు క్షమాపణ చెప్పాల్సిందే
- లేదంటే భారీ మూల్యం చెల్లించక తప్పదు
- పార్టీని విమర్శించే వారిందరినీ తప్పించాలి
- నోటీసులిస్తే చాలదు.. కఠిన చర్యలుండాలి
- కోమటిరెడ్డి, చిన్నారెడ్డిపైనా ఉండాల్సిందే
- సుస్మిత వ్యాఖ్యలతో ప్రతిపక్షాలకు అవకాశం
- కాంగ్రెస్ విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనవసర వివాదాలు..అదుపు తప్పిన విమర్శలతో తన సీఎం కుర్చీకే ఎసరు తెచ్చుకుంటున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాష..అదుపులేని విమర్శలనే బాధ్యత కల సీఎం హెూదాలో ఉండి కూడా అదే తోవలో వెళ్ళడం ఆయనకు రోజురోజుకు శత్రువులను తెచ్చిపెడుతోంది. అనివార్య పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరిన రేవంత్ ఆ పార్టీ అధిష్టాన లొసుగులను పసిగట్టి సరియైన లాబీయింగ్‌లతో ఆ పార్టీ తరపున ఏకంగా సీఎం కుర్చీనే అధిరోహించే రాజకీయ వ్యూహం అమలు చేసి సక్సెస్ అయ్యారు.అయితే అందివచ్చిన అవకాశాన్ని తను పూర్తిగా సద్వినియోగం చేసుకోకుండా స్వీయ తప్పిదాలతో నేలపాలు చేసుకునే పరిస్థితిని తెచ్చుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.అనివార్య పరిస్థితులో లేక రాజకీయ అవసరాల నేపథ్యంలోనే కాంగ్రెస్‌లో చేరిన రేవంత్ ఆ పార్టీ సిద్ధాంతాలను వంటబట్టించుకోలేదనే విమర్శలు బలంగా ఉన్నాయి.ఇప్పుడు రేవంత్ మూలంగా కాంగ్రెస్‌లో రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి.అచ్చ కాంగ్రెస్ వర్సెస్ పచ్చ కాంగ్రెస్ అనే వాదం ఊపందుకుంది.అచ్చ కాంగ్రెస్ అంటే కాంగ్రెస్ సిద్ధాంతాలను నరనరాన ఎక్కించుకున్న కాంగ్రెస్ వాదులు కాగా..పచ్చ కాంగ్రెస్ అంటే తెలుగు దేశం నుంచి కాంగ్రెస్‌లో చేరిన వర్గం. రేవంత్‌ని అచ్చ కాంగ్రెస్ నాయకుడిగా ఆ పార్టీ నేతలు అనుకోవడం లేదు.ఆయనను తెలుగుదేశం మూలాలున్న పచ్చ కాంగ్రెస్ నాయకుడిగానే ఆ పార్టీ నేతలు అంటున్నారు. పార్టీనే నమ్ముకున్న అసలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు మొండిచేయి చూపిస్తూ వలస వాద పార్టీ నాయకులకే పదవులు,ప్రాధాన్యం ఇస్తూ మమ్మల్ని నిర్లక్ష్యం చేస్తూ తన స్వంత ఇమేజ్‌ని,బలాన్ని పెంచుకునే పనిలో రేవంత్ ఉన్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.ఈ ఆరోపణలు ఇటీవల ఊపందుకున్నాయి.పార్టీ నేతలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితోపాటు తాజాగా కొండా సుష్మిత నోటి నుంచి కూడా ఇవే ఆరోపణలు వచ్చాయి.వాస్తవానికి ఈ ఆరోపణలు మెజార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మనస్సులో ఉన్నమాటలే అని అంటున్నారు.రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఫిరాయింపులను ప్రోత్సహించారు. దీనికి కారణం తన సీఎం కుర్చీకి ఎసరు వచ్చే సందర్భంలో మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే మాదిరిగా తన బలాన్ని పెంచుకోవాలనే కారణంతోననే విమర్శలు ఉన్నాయి.ఈ వ్యూహంతోనే రేవంత్ తన పూర్వ పార్టీ వాసనలున్న నేతలను,కొత్తగా గెలుపొందిన ఎమ్మెల్యేలను,బీఆర్ఎస్ పార్టీ నుంచి గోడ దూకించిన ఎమ్మెల్యేలను అదుపులో ఉంచుకుని తన బలాన్ని అధిష్టానానికి చూపించి వారిని భయపెట్టే రాజకీయాన్ని రేవంత్ అమలు చేస్తూ వచ్చారు.అయితే ఇప్పుడు ఆ వ్యూహమే బెడిసికొట్టి తన కుర్చీకిందకి నీళ్ల తెచ్చిందని అంటున్నారు.రేవంత్ అడుగులను నిశితంగా గమనిస్తూ వస్తోన్న అధిష్టానం రేవంత్‌ని తమ చేయి దాటకుండా చూడాలనే ప్రయత్నాలు చేసినా వాటిని రేవంత్ పట్టించుకోకుండా తన దారిలో తను రాజకీయం చేస్తూ వచ్చారు.అయితే అదును చూసి దెబ్బ తీసే ఎత్తులు..జిత్తులు కాంగ్రెస్ అధిష్టానం వద్ద చాలానే ఉంటాయి.అందుకు అనుగుణంగానే తెలంగాణలో కూడా సీఎం మార్పుకు దారులు వేస్తున్నట్లుగా ప్రచారం ఉంది. ఇప్పటికే సీఎం రేవంత్ వైఖరిపైన మంత్రులు గుర్రుగా ఉన్నారు.రేవంత్ ఒంటెత్తుపోకడలు..చేసే ప్రసంగాలు..హడావిడి నిర్ణయాలు..ఆర్భాట కార్యక్రమాలపై పార్టీనేతల్లో అసంతృప్తి ఉంది.అదేవిధంగా పాలన మీద పట్టులేకపోవడంతో ఉన్నతాధికారులు మంత్రుల మాటలే వినడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.గతంలో రేవంత్‌కు పూర్తి మద్దతుగా ఉన్న వర్గాలే ఇప్పుడు ఆయన పాలనా సామర్థ్యం మీద పెదవి విరుస్తున్నారు.ఈ పరిస్థితుల్లో తన మీద పార్టీ నాయకుల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలు,నేతలకు న్యాయం చేయకుండా వలసవాద పార్టీ నేతలనే అందలం ఎక్కిస్తా అనే రేవంత్ వైఖరే ఇప్పుడు కాంగ్రెస్‌లో అసమ్మతి అగ్గిని రాజేసింది.ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేండ్లు కావస్తున్నా ఇంతవరకూ పూర్తి స్థాయి మంత్రివర్గ విస్తరణ చేయలేకపోవడంతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీని చేయకపోవడం పూర్తిగా వైఫల్యమే. అందుబాటులో ఉన్న కాలాన్ని వృథా చేసుకుంటూ పదవుల భర్తీలో నాన్చివేత వైఖరి పార్టీలో అసంతృప్తిని పెంచేలా చేస్తోంది.ఇదంతా ఇలా ఉంటే ఎప్పుడో ఎన్నికలు ఉండగా ఇప్పుడే టికెట్ల ప్రకటన,అభ్యర్థుల గెలుపోటములపైన సీఎం రేవంత్ మాట్లాడటం తగదు.వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాలే అనేక చిక్కులను తెచ్చిపెడుతున్నాయి. సందర్భం, సమయం చూడకుండా రేవంత్ మాట్లాడటం ఇప్పుడు కాంగ్రెస్‌లో అసమ్మతి చిచ్చు రేపింది.పరకాల నియోజకవర్గంలో పర్యటించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ పార్టీనే మళ్ళీ గెలిపించాలని అంటే సరిపోయేది.మళ్ళీ అక్కడి సిట్టింగు శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డినే గెలిపించాలనడం పూర్తిగా తప్పిదమే. ఎందుకంటే ఇప్పుడు కాంగ్రెస్ తరపున గెలుపొందిన రేవూరి ప్రకాశ్ రెడ్డి మీద నియోజకవర్గంలో పూర్తి వ్యతిరేకత ఉంది. ఆయన వయస్సు విశ్రాంతి తీసుకునే దశలో ఉంది.అలాంటప్పుడు ఆయన పనితీరును క్షేత్రస్థాయిలో సర్వే ఆధారంగా పరిశీలించి ఎన్నికల సమయంలో టికెట్లు కేటాయింపులో తగిన నిర్ణయం తీసుకునే బదులు మళ్ళీ ఆయనకే ఓట్లు వేయాలని సీఎం చెప్పడం అంటే టికెట్ ఆయనకే అని అర్థం కదా? ఈ విషయంలో కొండా సురేఖ కుమార్తె సుష్మిత స్పందించారు.ఇప్పుడే పార్టీ టికెట్లు ఎలా డిసైడ్ చేస్తారు? అధిష్టానం తీసుకునే నిర్ణయం మీరెలా తీసుకుంటారని ప్రశ్నించింది.వాస్తవానికి కొండా సుష్మిత సంధించిన ప్రశ్నలతో రేవంత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఏ నేత దెబ్బతీయనంతగా రేవంత్‌ని కొండా సుష్మిత దెబ్బతీశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.బయటకి చెప్పకున్నా సష్మిత వ్యాఖ్యలకు పార్టీలో అనూహ్య మద్దతు ఉంది.ఆమె చేసిన ఆరోపణలపై పార్టీలో అనేకమంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందరూ పడుతున్న ఆవేదనను సుష్మిత బయటపెట్టిందనే అభిప్రాయం పార్టీ నేతలు, క్యాడర్‌లో ఉంది. సుష్మిత చేసిన వ్యాఖ్యలు, ఆరోపణల్లో నిజానిజాలను పరిశీలించి లోపాలను సరిచేసుకోకుండా ఎమ్మెల్యేలు,పార్టీ నేతలతో ఎదురుదాడి చేయించడం రేవంత్ చేసిన మరో రాజకీయ తప్పిదం.పరకాలలో కొండా మురళీ వర్గం బలంగా ఉంది.అలాంటి పరిస్థితుల్లో వారిని కాదని టికెట్ ప్రకటన చేయడం అనేది రేవంత్ చేసిన తప్పే.రేవూరి ప్రకాశ్ రెడ్డికి గడిచిన ఎన్నికల్లో టికెట్ రావడం..ఆయన గెలుపొందడం అదృష్టమే. ఇక ఆయన విశ్రాంతి తీసుకునే దశలో మళ్ళీ టికెట్ ఆయనకే ఇప్పించే ప్రయత్నం చేయడం అంటే పార్టీ ఓటమికి దారులు వేస్తున్నట్లే అనే అభిప్రాయం ఉంది.ఇలాంటి పరిస్థితే చాలా నియోజకవర్గాల్లో ఉంది.కాంగ్రెస్ పార్టీ నుంచి గడిచిన ఎన్నికల్లో కొత్తగా గెలుపొందిన వారిలో దాదాపు ఒకరిద్దరు మినహా మొత్తం ఎమ్మెల్యేల పనితీరు దారుణంగా ఉంది.ఈ సారి మళ్ళీ వారికే టికెట్లు కేటాయిస్తే అందరూ ఇంటిదారి పట్టే పరిస్థితే ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను తెలుసుకుని సర్వే ఆధారంగా టికెట్లను కేటాయించాలే తప్ప ఏ నియోజకవర్గంలో పర్యటిస్తే అక్కడ వారిని పొగడటానికి ఏదో అనాలోచిత,అవివేక ప్రకటనలు చేస్తే ఇలానే ఉంటుంది.మొత్తం మీద కాంగ్రెస్‌లో ఓ వైపు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి,చిన్నారెడ్డి,కొండా సురేఖల అసమ్మతి ఎటుదారితీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వారిపైన వేటు తప్పదనే సంకేతాలు ఇస్తే అసమ్మతి అదుపులోకి వస్తుందా? లేక సీఎం కుర్చీ మార్పు ఉంటుందా? అనే చర్చ జోరుగా సాగుతోంది.ఏది ఏమైనప్పటికీ రేవంత్ ఓ విఫల నాయకుడనే ముద్ర నానాటికి పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం స్వయంకృతాపరాధమే. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా అనవసర వివాదాలు..అదుపులేని ప్రసంగాలతో మొదటికే మోసం తెచ్చుకోవడం ముమ్మాటికి రేవంత్ సీఎం సీటుకు తెచ్చే అంశమే.

..............................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110,8074124190**

..........................

## శ్రీ సాయిబాబా ఆలయంలో వరలక్ష్మి పూజ

### ఘనంగా నిర్వహించిన ట్రస్ట్ సభ్యులు



**వాస్తవం : జూబ్లీహిల్స్**

వరలక్ష్మీ వ్రతం అనేది హైందవ సాంప్రదాయంలో స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించే ప్రముఖ పర్వదినం.అష్టలక్ష్మి లకు ప్రతికగా భావించే లక్ష్మీదేవి అనుగ్రహం కోసం కుటుంబ శ్రేయస్సు, సౌభాగ్యం , ఆయురారోగ్యాలు, సిరి సంపదల కొరకు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. అటువంటి వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం జవహర్ నగర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా దేవాలయంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ( వరలక్ష్మి )అమ్మవారికి ప్రత్యేక పంచా మృత్రాలతో పాలభిషేకం, పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు గోలి మల్లారెడ్డి ,బరిగెల జ్ఞానేశ్వర్, రంగస్వామి , రజిని , లక్ష్మీ, సుజాత వేణుగోపాలరావు కిషోర్ పాల్గొన్నారు పూజారి వికాస్ శర్మ,సునీల్ శర్మ భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేసి భక్తులు బాబా కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమం షిరిడి సాయి ద్వారకమై ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాలపై అసత్య ప్రచారం

### ఉపసర్పంచ్‌పై అధికారులకు ఫిర్యాదు



**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండల పరిధిలోని వల్లంపట్ల గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచార చిత్రాలను మార్ఫింగ్ చేసి అసత్య ప్రచారం చేస్తున్నారంటూ గ్రామ ఉపసర్పంచ్ మాచర్ల రఘుపై వార్డు సభ్యులు నల్లగొప్పుల రాజు, మల్లిగారి రంజిత్ తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సైలకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్లు, ఆసరా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాల ప్రచార చిత్రాల్లో సీఎం ఫొటో, అధికారిక లోగోలను తొలగించి, వాటి స్థానంలో ఉపసర్పంచ్ మాచర్ల రఘు ఫొటోను పెట్టి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మన ఊరు వల్లంపట్ల గ్రూపులో ఇలాంటి మార్ఫింగ్ చేసిన ఫొటోలను పోస్టు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పథకాలను వ్యక్తిగత ప్రచారానికి ఉపయోగించుకోవ డంపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు చెట్కూరి శ్రీశైలం, చింతల పాపిరెడ్డి, చిం తల కరుణాకర్‌రెడ్డి, వేల్పుల రాజు యాదవ్, పోగుల హరీష్, వంగపల్లి యాదగిరి, కొత్త దినేష్, ఇప్పల మల్లేశం పాల్గొన్నారు.

# టార్గెట్ కొండా..రేవంత్ స్కెచ్

# బహిష్కరించక ముందే వెళ్లిపోండి

## కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 21:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.

### సుస్మిత వ్యాఖ్యలపై సురేఖ స్పందించాలి : బీర్ల ఐలయ్య

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు.

### సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం : వేముల వీరేశం

కుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెల్లించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తల నొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు.

### సీఎం రేవంత్‌ను బలహీనపర్చాలని చూస్తున్నారు : బాలు నాయక్

పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు.

### ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా : నాయిని రాజేందర్

కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృధా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషు లు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని, ఏమైనా ఉంటే అధిష్టానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.





## టీ కాంగ్రెస్‌లో అలడి

**రెండు గ్రూపులుగా విడిపోయిన సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ**



తెలంగాణ కాంగ్రెస్‌లో అగ్గి రాజుకుంది. ఇన్నాళ్లు నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు మంత్రి కొండా సురేఖ ఎపి సోడ్‌తో ముదిరి పాకాన పడ్డాయి. సురేఖను టార్గెట్ చేస్తూ కొంతకాలంగా రేవంత్ రెడ్డి శిబిరం పావులు కదుపుతున్నది. కొన్నిసార్లు అధికారిక కార్యక్రమాలకు సైతం మంత్రి సురేఖకు ఆహ్వానం లేకుండానే పనులు చేస్తున్నారు. కడియం శ్రీహరితో ఇదే విష యంలో పలుమార్లు మంత్రి గొడవ కూడా పడ్డారు. తాజాగా మంత్రి కూతురు కొండా సుస్మిత సీఎం రేవంత్ పై తీవ్ర ఆరోపణలు చేసింది. రేవంత్ రెడ్డి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాని, వాటిన బయటపెడు తానని హెచ్చరించడంతో రేవంత్ రెడ్డి శిబిరంలో అలజడి మొదలైంది. కొండా ఫ్యామిలీకి ఎలాగైన చెక్ పెట్టాలని ఉమ్మడ వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలతో స్కెచ్ వేశారు. ఈ క్రమంలో కొండా సురేఖకు వ్యతిరేకం గా, తనకు మద్దతు తెలుపుతూ మీటింగ్ పెట్టమని తన వర్గానికి రేవంత్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో20 నుండి 30 మంది రేవంత్ రెడ్డి వర్గం ఎమ్మెల్యేలు సమావేశం కానున్నట్లు విశ్వసనీయ సమా చారం. ఈ మీటింగ్‌కు ఎవరు వస్తారు? ఎవరు డుమ్మా కొడతారని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. మీటింగ్‌కు వచ్చిన వారు రేవంత్ రెడ్డి వర్గమని, రానివారు అంతా ఒరిజినల్ కాంగ్రెస్ వర్గమని నిర్ధారణకు రావొచ్చంటూ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు తనకు మద్దతు ఇస్తున్న నాయకులకు ఫోన్లు చేసి, మనం కూడా మీటింగ్ పెట్టుకుందామని కొండా సురేఖ సిద్ధమవు తున్నట్లు తెలిసింది. అటు సీఎం ఇటు మంత్రి సురేఖ వర్గీయులు రెండు వర్గాలుగా చీలిపోవంతో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు



**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంభిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.అయితే రాష్ట్రంలో తాజాగా ఉన్న పరిస్థితుల మూలంగానే రేవంత్ అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొండా ఎపిసోడ్‌తో రేవంత్ టీం అప్రమత్తమైనట్లు అందుకే తన పర్యటనను రద్దు చేసుకున్నారని అంటున్నారు.

## మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి

### 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల డిమాండ్




**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు తీవ్రంగా ఖండించారు. మంత్రి కొండా సురేఖను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.కొండా సురేఖ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించే విధంగానే ఉందని, కేటీఆర్, సమంత అంశంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీకి తలనొప్పిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు కానీ, అనామకులైన కొండా సుష్మిత కాంగ్రెస్ ఎమ్మెల్యేను పట్టుకొని అడ్డగోలుగా మాట్లాడుతుందని, ఇంతకంటే బజారు కల్చర్ ఎక్కడా ఉండదని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న వాళ్లకి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. కొం డా సురేఖకు నోటీసులు ఇస్తే, నా బిడ్డ మాటలకు నాకు సంబంధం లేదని బుకాయిస్తుందని ఆరోపించారు. సంబంధం లేకపోతే ముఖ్యమంత్రిపై కూతురు చేసిన వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మీరు మాట్లాడుతున్న తప్పుడు భాషకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మూల్యం చెల్లిస్తున్నారని, మీరు మాత్రం మీ పదవిని ఎంజాయ్ చేస్తూ పార్టీని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎవరు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్టానాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నాడు. మునుగోడు ఉప ఎన్నికల్లో నీ గతి ఏమైందో తెలుసు కదా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఏ పార్టీలో అయినా సక్రమంగా గొడవలు లేకుండా ఉన్నావా కొండా సురేఖ? ఒక్క ఎమ్మెల్యేతో అయినా మంచి సంబంధాలు ఉన్నాయా ? నీ బిడ్డ మాట్లాడుతుంటే వెనుక బ్యానర్లో నీ ఫోటో ఉంటది, నీకు నీ బిడ్డ వ్యాఖ్యలకు సంబంధం లేదు అనడం ఏంటి? అంటూ విమర్శలు చేశారు. ఇంకెన్ని రోజులు నీ బ్లాక్‌మెయిల్‌తో పాలిటిక్స్ నడిపిస్తావని దుయ్యబట్టారు.పార్టీలోనే కొన్ని గుంట నక్కలు కొండా సురేఖ వెనకాల ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రక్తం తాగింది చాలు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కొండా సురేఖకు సూచించారు. పార్టీ బహిష్కరించక ముందే వెళ్లిపోతే మంచిదని హితవు పలికారు. మీడియా సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, బీర్ల ఐలయ్య , మధుసూదన్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి , దొంతి మాధవరెడ్డి, మందుల సామేల్ , వెడ్మ బొజ్జు , వేముల వీరేశం, బుయ్యని మనోహర్ రెడ్డి , కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , బత్తుల లక్ష్మా రెడ్డి , బాలు నాయక్ , వీర్లపల్లి శంకర్ , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , చిక్కుడు వంశీకృష్ణ ,బల్మూరి వెంకట్, బస్వరాజు సారయ్య పాల్గొన్నారు.